# ఇంటింటికీ బీఆర్ఎస్

- గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం
- తొర్రూరులో ప్రారంభించిన పార్టీ శ్రేణులు
- చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న నాయకులు
- మంత్రి ఎర్రబెల్లికి భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకెళ్తున్న గులాబీ దండు



తొర్రూరులో బొడ్రాయి వద్ద పూజలు చేసి ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

తొర్రూరు, నవంబర్ 8 : పాలకుర్తి నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ తొర్రూరు మున్సిపల్ కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని మొదలుపెట్టారు. బుధవారం తొర్రూరు మున్సిపల్ కేంద్రం లోని బొడ్రాయి వద్ద పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి పాటిమీద ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ నగర్ నుంచి టీచర్స్ కాలనీ వరకు పలు వార్డుల పరిధిలో వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న వాణిజ్య, గృహ సముదాయాలకు వెళ్లి సుమారు 500మంది పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న పథకాలకు తోడు మూడో సారి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమం కోసం చేపట్టబోయే పథకాలకు సంబంధించి రూపొందించిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. తొర్రూరు మున్సిపాలిటీలో మంత్రి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో తొర్రూరు రెవెన్యూ డివిజన్‌గా, మున్సిపల్ కేంద్రంగా రూపాంతరం చెందిందని తెలిపారు. తొర్రూరులో సుమారు రూ.200కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. దయాకర్‌రావు చేసిన కృషిని వివరిస్తూ మరోసారి ఆయనను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్, తన గెలుపునకు కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడెం యాకయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు, బేడ బుడగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టాలి..

పాలకుర్తి, నవంబర్ 8 : అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం మండలంలో వల్మిడిలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వావిలాలలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఇన్‌చార్జి గిరగాని సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి పట్లూరి అశోక్‌బాబు, సర్పంచ్ కత్తి సైదులు, ఎంపీటీసీ సోమనారాయణ, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి వీరమల్ల రాజు, వావిలాల సర్పంచ్ గంట పద్మ, ఎంపీటీసీ మౌనిక, ఉపసర్పంచ్ విజయ్‌రాజు, రైతు కో-ఆర్డినేటర్ ముత్తినేని కరుణాకర్ పాల్గొన్నారు.

### 'ఎర్రబెల్లికే మా మద్దతు'..

అభివృద్ధి ప్రదాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకే మా మద్దతు అని పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామ యాదవులు ముక్తకంఠంతో ప్రకటించారు. బుధవారం మంత్రిని కలిసి మద్దతు పలికారు. మంత్రి మాట్లాడుతూ కులవృత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. తనకు అండగా నిలిచిన యాదవ కులస్తులను అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జి గిరగాని సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

### ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

పెద్దవంగర, నవంబర్ 8 : వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి కోరారు. బుధవారం మండలంలోని చిట్యాల గ్రామంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు కొమురెల్లి, అశోక్, పరమేశ్ పాల్గొన్నారు.



కడవెండి లో ఇంటింటి ప్రచారానికి బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు

### కడవెండిలో ఇంటింటా ప్రచారం..

దేవరుప్పుల, నవంబర్ 8 : కడవెండిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరందుకుంది. పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కడవెండి గ్రామం ఏకపక్షంగా మద్దతుగా నిలిచింది. వందలాది మంది పార్టీ శ్రేణులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటెయ్యాలని బొట్టుపెట్టి కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, సర్పంచ్ పోతిరెడ్డి బెత్తినారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, పార్టీ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు నేతృత్వంలో ఈ కార్యక్రమం కొనసాగగా వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీంతో గ్రామం గులాబీమయమైంది.

## ఎన్నికల్లో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

- యూత్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలి
- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 8 : ఎన్నికల్లో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు, సోషల్‌మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని వారికి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో యూత్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు హరీశ్‌యాదవ్, యూత్ నాయకులు అనుదీప్, రాముమూర్తి, సోషల్ మీడియా ప్రతినిధి అనిల్, యూత్ నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

### మృతుల కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి/కొడకండ్ల, నవంబర్ 8 : పాలకుర్తి మండలంలోని మంచుప్పుల గ్రామంలో ముదిరాజ్ సంఘం సొసైటీ గ్రామ కార్యదర్శి ఊదరి యాకయ్య తండ్రి భిక్షపతి, కొడకండ్ల మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పీ సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ఆయా గ్రామాలకు వెళ్లి మృతదేహాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంచుప్పులలో ఆమె వెంట పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, స్థానిక సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బండిపల్లి వెంకన్న, చిక్కుడు రాములు, మామిండ్ల లక్ష్మణ్, రామేశ్వరంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆయారాం..గయారాంలను పట్టించుకోవద్దు

**పార్టీ శ్రేణులతో సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌రావు**

దేవరుప్పుల, నవంబర్ 8 : కొంత మంది తమకు తాము లీడర్లుగా చెలామని అవుతూ డబ్బులకు ఆశపడి పార్టీలు మారుతుంటారని, వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఝాన్సీరెడ్డి ఇస్తున్న డబ్బులకు ఆశపడి కొందరు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారని, వీరంతా గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి ఓటేసిన వారు కాకపోగా, వారి వ్యక్తిగత లబ్ధికోసం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారేనని తెలిపారు. వీరంతా కేసీఆర్ పథకాలను అనుభవిస్తూ, మంత్రి ఎర్రబెల్లితో లబ్ధి పొందిన వారేనని తెలిపారు. పార్టీ పిరాయింపు వారి విచక్షణకే వదిలేస్తున్నామని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తిలో నాయకులు కరువై విదేశాల నుంచి కనీస రాజకీయ అనుభవం లేని మహిళను పెడితే ఎవరు గెలిపిస్తారన్నారు. విదేశీ డబ్బుల మాట లు ఓటర్లపై కుమ్మరించి ఓట్లు దండుకోవాలనే వారి ఆశలు పాలకుర్తిలో సాగవన్నారు. ఎర్రబెల్లి గెలుపు ఎప్పుడో ఖాయమైందని, గతం కంటే మెజార్టీ తేవడమే మనలక్ష్యంగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకుడు మనోహర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ఈదునూరు నర్సింహారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, మొల్గూరి రమేశ్, బిళ్ల యాదవరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, తాళ్లపల్లి మహేశ్, దుద్దుల సత్తయ్య, కట్ట యాదవరెడ్డి, మరాఠి మల్లేశ్, గాదెర శ్రీకాంత్, గుండె మహేందర్, యాదగిరి పాల్గొన్నారు.

## చెక్ పోస్టును తనిఖీ చేసిన సీపీ

**సిబ్బందికి విధులపై పలు సూచనలు**

రాయపర్తి, నవంబర్ 8 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేపడుతున్నారు. మండలంలోని కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న ఎన్నికల చెక్ పోస్టును ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సీపీ మాట్లాడుతూ తనిఖీ సమయాల్లో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రాయపర్తి ఎస్సై విజయ్ పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ రాయపర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ యూత్‌నాయకులు

పెద్దవంగర, నవంబర్ 8 : నిరుపేదల అండగా ఉండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బుధవారం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్లకుంటలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పోచంపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువ నాయకులు బీఆర్ఎస్ చేరగా మంత్రి దయాకర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, వెంకన్న ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

పెద్దవంగర, నవంబర్ 8 : మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బంధు వెంకన్న తండ్రి మల్లయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శలో మంత్రి వెంట సర్పంచ్ భాస్కర్‌రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి సంజయ్, మండల రైతు బంధు కన్వీనర్ సోమారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, గ్రామ రైతు బంధు కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు సుధీర్ కుమార్, సునీల్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, పూర్ణచందర్, మల్లేశ్, ప్రసాద్, లక్ష్మయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, సత్తయ్య, యాకయ్య, రాజుగౌడ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు

## సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు**

పెద్దవంగర, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ సారథ్యంలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని, విపక్షాలకు అధికారం ఇస్తే తెలంగాణ మరో 50ఏళ్ల వెనక్కి పోతుందని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని పోచారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యనాయకులతో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్నయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విపక్షాల మోసపూరిత హామీలతో ప్రజలు ఆగం కావొద్దన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలువాలన్నారు. నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, మల్లికార్జునచారి, బాలునాయక్, సారయ్య, జనార్దన్, యాకన్న, మల్లయ్య, సతీశ్, లింగన్న, నర్సింహులు, వెంకన్న, పాల్గొన్నారు.